ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

★ ఉదయం Regd. A-309.

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్యాజూయిల్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥18	4-00
100 అం॥ 12 వెలలు		3-00
కాంపెనీలు పెండరు కొరు నోటీసులు		6-00
కంపెని అధ్యక్షోపన్యాసాలు		4-00

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

110624

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-50
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20

సంపుటి:3 సంచిక 228 * సికిందరాబాద్ 23-5-1963 గురువారం * 6 పేజీలు 7 నయా పైసలు

వచ్చేమూడేళ్లలో సైనిక బలాన్ని రెట్టింపు చేయడానికి అవసరమైన ఆయుధసామగ్రి

ఇండియా కోరినదని వాషింగ్టన్ పత్రికా గోష్ఠిలో టి. టి. కె. వెల్లడి

వాషింగ్టన్, మే 22 (పి టి ఐ)

నగదు మొత్తం ఇంత అనే నిర్ణయంతో కాకుండా అవసరమైన వస్తువులేమిటో వివరిస్తూ ఇండియా ఆయుధ సహాయానికి అభ్యర్థించిందని, అంశాల సమగ్ర పరిశీలన ఇప్పుడు జరుగుతున్నదని భారత ఆర్థిక రక్షణ సమన్వయశాఖ మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి నేడిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటించారు

రాబోవు మూడు సంవత్సరాల కాలం సైన్యాల బ్యాబలాన్ని రెట్టింపు చేసుకోవడానికి అదే కాలంలో రక్షణ పాలుగుర్చిన ఉత్పత్తికి తగు యంత్రాంగాన్ని రెండు దశలలో నెలకొల్పడానికి విమానాశ్రయాలు రేడియో సంబంధాలను రెండేండ్ల కాలంలో నెలకొల్పుకోవడానికి ఇండియా సహాయాన్ని కోరినట్టు ఆయన వివరించారు.

ఇండియా కోరిన విమానాలలో రవాణా బాంబర్ పైటర్ - బాంబర్ రకాలున్నట్టు ఆయన పేర్కొన్నారు కొన్నిసార్లు కాలతో బాంబర్ పరికరాలు ముందుగానే తగు అనుకూలమైన కల్పనాలనం దువల్ల సూపర్ సానిక్ జెట్ విమానాలు అవసరమని భావించి వాటిని కూడా కోరినదని ఆయన వివరించారు. ఇండియా నివేదించిన సమస్యల పరిశీలన జరుగుతున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ఇండియా ఈ పరికరాలను క్రీడా విలాస వస్తువులుగా కాని, లేదా పోని ప్రతిష్ఠ కోసం కాని కోరలేదని, కేవలం ఉపయోగం కొరకే అని ఆయన అన్నారు.

భారత సైనిక సమస్యల వ్యూహా రచనపై ఇండియాకు కామన్వెల్త్ దేశాలు అమెరికా మధ్య సన్నిహిత సమాలోచనలు భవిష్యత్తులో సాధ్యమని ఆయన అన్నారు ఒకటి రెండు సంవత్సరాల క్రితంవరకూ ఆ విషయాలపై ఇండియా కామన్వెల్త్ మధ్య పరస్పరాభిప్రాయాలమ తెలుపుకోవడం జరుగుతుండేదని. దీనినే అమెరికాకు కూడా విస్తృతం చేయవచ్చని కామ అభిస్తున్నానని ఆయన అన్నారు.

ఈలాంటి విషయాలకు ఒప్పందాలు అవసరమని. అవగాహనా వైఖరి చాలనీ ఆయన అన్నారు. కామన్వెల్త్‌కు ప్రాతిపదిక అవగాహనాపాయత వైఖరేనని సందులనుగూర్చి చెప్పివారికి కామన్వెల్త్ పద్ధతి తన సమాధానమని ఆయన అన్నారు

భారత రక్షణ పథకాన్ని అమెరికా సైనిక నిపుణులు భాగాలవారీగా విభజించి అంశాలవారిగా పరిశీలిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

సైనిక సైనిక బలాన్ని ఎదుర్కొనడంలో భూమి నుండి ప్రయోగించే క్షిపణుల విషయం భారత సైనిక పుణులు పరిశీలిస్తున్నారని విమాన దాడులను ప్రతిఘటించడంలో సమర్థ ఆయుధం సరిపోదని సైనిక్ విమాన దాడులను నిరోధించగల సాధన సంపత్తి కావాలని శ్రీ టి టి కృష్ణమాచారి అన్నారు.

రామగుండం థర్మల్ కేంద్రం విస్తరణకు అమెరికా ఇచ్చే 84 లక్షల డాలర్ల రుణం కాలాకు ఒప్పందంపై సంతకాలు జరుగుతున్న దృశ్యం.

"పర్యటన సఫలం"

వాషింగ్టన్, మే 22 (పి. టి. ఐ)

ఆర్థిక రక్షణ వ్యవహారాల సమన్వయశాఖ మంత్రి శ్రీ టి. టి కృష్ణమాచారి ఇక్కడ యిచ్చిన విలేకరులతో గోష్ఠిలో మాట్లాడుతూ తన పర్యటనోద్దేశం ఫలించినదే అన్నారు

తానిక్కడ చాలా మందిని కలుసుకొన్నానని సైనిక దురాక్రమణ దృష్ట్యా ఇండియా ఎదుర్కొంటున్న సాధక బాధకాలను వారికి వివరించానని ఆయన చెప్పారు.

ఇండియాకు "ఇంత" సహాయం చేయాలని కాని అంతే అని చెప్పలేదని, ఇండియా రక్షణ పథకాన్ని ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని తెలిపి అమెరికా ఎంత సహాయం చేయగలుగుతుందో అడిగానని ఆయన అన్నారు

అమెరికా ఇండియాకు కొంతవరకు ఆర్థిక సహాయం కొంతవరకు సాంకేతిక తదితర సహాయం చేయవలసి ఉంటుందని శ్రీ టి టి కృష్ణమాచారి అన్నారు

కాశ్మీర్ వివాదంలో బ్రిటిష్ లేబర్ పార్టీ జోక్యంచేసుకోబోదు

ఢాకాలో జాన్ స్ట్రాచీ ప్రకటన

ఢాకా మే 22 (పి. టి. ఐ)

కాశ్మీర్ వివాదంలో బ్రిటిష్ లేబర్ పార్టీ జోక్యం చేసుకోబోదని నిన్న ఇక్కడికి వచ్చిన పార్లమెంటరీ లేబర్ పార్టీ ప్రతినిధి వర వాయకుడు జాన్ స్ట్రాచీ ప్రకటించారు. కాని ఇండియా పాకిస్తాన్ దేశాలు ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నదే తమ అభిమతమని స్ట్రాచీ అన్నారు.

భూగర్భ పరిశోధనపై చర్చా గోష్ఠి

నగరంలో ఈ నెల 27 నుండి ప్రారంభం

హైదరాబాదు, మే 22 (పి టి, ఐ)

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషను ఆధ్వర్యంలో ఇక్కడ భూగర్భ పరిశోధనలపై ఒక చర్చాగోష్ఠి మే 27 నుండి ప్రారంభం కానున్నది,

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి వి జి రాజు గోష్ఠిని ప్రారంభిస్తారు, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సిలరు డాక్టరు డి యస్ రెడ్డి అధ్యక్షత వహిస్తారు.

జాతీయ భూగర్భ పరిశోధన సంస్థ డైరెక్టరు యం యస్ కృష్ణను "భూగర్భశాస్త్ర విశ్వరూప శాస్త్ర విశ్వం" అనే విషయంపై ప్రారంభోపన్యాసం చేస్తారు దేశంలోని అనేక యూనివర్సిటీల ప్రతినిధులు, భూగర్భ పరిశోధనా సంస్థ, మొదలైన సంస్థల ప్రతినిధులు ఈ గోష్ఠిలో పాల్గొంటారు.

ఇండియన్ జియోఫిజికల్ యూనియన్ " ప్రథమ సమావేశం కూడా ఇక్కడ మే 28న జరుగుతుంది. రక్షణ మంత్రి వైజ్ఞానిక వ్యవహారాల విభాగం డాక్టర్ సూరి భగవంతం "భూమి-మన చుట్టూఉన్న జగత్తు" అనే విషయంపై ప్రసంగిస్తారు.

గోవాలో ప్రధాని నెహ్రూకు ఘన స్వాగతం

పాంజిమ్, మే 22 (పి. టి. ఐ.)

గోవాలో మూడురోజుల పర్యటించడానికి ప్రధాని నెహ్రూ నేడుఇక్కడికి వచ్చారు. ఢిల్లీనుండి విమానంలోవచ్చిన ప్రధాని ఇక్కడికి 27 మైళ్ళదూరంలో ఉన్న డాబోలిమ్ విమానాశ్రయంలో దిగారు.

విమానాశ్రయంవద్ద ప్రధాని సమారు పదివేలమంది జనం ప్రధాని విమానంలో నుండి దిగుతుండగా హర్షధ్వనులు చేశారు. శ్రీ నెహ్రూను సరిగా చూడడానికి జనం వీలుగాఉన్న ప్రదేశాలన్ని ఆక్రమించుకొన్నారు.

ప్రధాని మొదట పూజలు జరిపిన మనస్వాగతానికి ముకుళిత హస్తాలతో నమస్కారం చేయడంద్వారా సమాధానమిచ్చారు. తర్వాత చేయిపైకెత్తి ఆడించివారి స్వాగతాన్నందుకున్నారు

ప్రధాని ప్రయాణిస్తున్న "రాజ హంస" విమానం విమానాశ్రయంలో దిగగానే "పండిత నెహ్రూ జిందాబాద్" "దాదా నెహ్రూ జిందాబాద్" అనే నినాదాలు మిన్నుముట్టాయి;

ప్రధాని విమానంలో నుండి దిగుతుండగా ఎదురేగిగోవా గవర్నర్ శ్రీ టి. శివశంకర్ ఆయనకు స్వాగతం చెప్పారు. గోవా డామన్ డయ్యూ ప్రదేశ్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీపురుషోత్తం కాకోడ్కర్ ప్రధానికి పూలమాలలు వేశారు.

తొలి పర్యటన

శ్రీ నెహ్రూ గోవా పర్యటనకు రావడం ఇదే తొలిసారి. 24 సంవత్సరాలక్రితం 1937లో శ్రీ నెహ్రూ

[మిగతా 6వ పేజీలో]

అయూబ్ ముస్లింలీగ్ సభ్యత్వ స్వీకారం

రావల్పిండి మే 22 (పి. టి ఐ)

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాను నేడు ముస్లిం లీగ్ లో సభ్యునిగా చేరారు దీనితో సమారు సంవత్సరంగా ఉన్న అనిశ్చిత స్థితి తొలగి పోయినది అయూబ్ పార్టీ సభ్యత్వ పత్రంపై సంతకంచేసి రెండు విధాల సభ్యత్వం రుసుం చెల్లించారు.

యు.పి. ఉపఎన్నికల్లో ఓటమిపై దర్యాప్తు

కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నిర్ణయం

న్యూఢిల్లీ మే 22 (పి టి ఐ)

ఉత్తరప్రదేశ్ లోని ముఖ్యమైన రెండు నియోజకవర్గాలలో కాంగ్రెసుకు జరిగిన పరాజయానికు గల కారణాలు కనుగొనడానికి కాంగ్రెసు అధిష్ఠానవర్గం విచారణ జరిపించగలదని తెలుస్తున్నది.

రెండు నియోజకవర్గాల నుండి పి ఐ పి పరిశీలకుల నివేదికలు అందిన మీదటనూ వాస్తవ పరిస్థితిని గూర్చి స్పష్టంగా అంచనా వేయడం జరగనని పి ఐ.పి.పి ప్రతినిధి అన్నారు.

నిన్నటి బెంగాల్, కేరళ ఆంధ్ర రాష్ట్రాలలో జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెసు పాల్గొనిన విజయాలవట్ల కాంగ్రెస్ వర్గాల వారు హర్షాన్ని సంతృప్తిని ప్రకటించారు.

ప్రధాని నెహ్రూ ప్రధాన సేనాని

జోధ్‌పూర్, మే 22 (పి టి ఐ)

యావద్భారతజాతి ఒక మహా సైన్యమని ప్రధాని నెహ్రూ దానికి ప్రధాన సేనాని అని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ అభివర్ణించారు

రాజకోట్ పార్లమెంటరీ నియోజకవర్గం ఉపఎన్నిక ప్రచారం సందర్భంగా ఇక్కడ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, "సేనానికి సైనికులకు వ్యత్యాసంలేని ప్రపంచంలో ఏసేన గెలుపొందజాలదు" అని ఆయన అన్నారు "ప్రధాని నెహ్రూ దేశాంగ విదేశాంగ విధానాలను ఈ దృష్టితో నే చూడాలి" అని శ్రీ చవాన్ అన్నారు.

ఇండియా, అమెరికాల మధ్య భారత నౌకలో సరుకు రవాణా

జూన్ 8 వ తేదీనుంచి ప్రారంభం

న్యూఢిల్లీ మే 22

ఇండియా అమెరికాలమధ్య నూటిగా సరుకులను రవాణాచేసే నౌకసర్వీసును భారత షిప్పింగ్ కార్పొరేషను వచ్చే నెల నుంచి ప్రారంభించనున్నదని న్యూయార్కులోని భారత కాన్సులు జనరల్, శ్రీ ఎస్. కె రాయ్ నిన్న యిక్కడ యీ విషయమ ప్రారంభోత్సవ సందర్భంగా జరిగిన విందు సమావేశంలో ప్రకటించారు భారత దేశంలో నిర్మించబడిన నౌక ఇండియా, అమెరికాలమధ్య నడవడం యిదే ప్రథమం ఈ సర్వీసు నెలకొకసారి వుంటుంది

ఈ సర్వీసు ప్రారంభమవుతున్నందుకు హర్షాన్ని వ్యక్తపరుస్తూ యిందువల్ల ఇండియా అమెరికాల మధ్య సాన్నిహిత్యం పెంపొందగలదని ఆశిస్తున్నారు శ్రీ రాయ్ భారతషిప్పింగ్ కార్పొరేషను అమెరికాలో తమ ఏజెంటుగా బ్రూను ఎల్లి అండ్ కంపెనిని నియమించింది. ఈ సర్వీసులో తొలి నౌక "విశ్వమాయి" వచ్చేవారం రేవు చేరిన భారత తీరం మంది అమెరికాకు బయలు దేరుతుంది. అమెరికాలోని నౌకా వ్యాపారులూ దిగుమతి వ్యాపారులూ యీ సర్వీసుకు చేయూతనివ్వడం హర్షదాయకంగా వుందని యీ కార్పొరేషను మేనేజింగు డైరెక్టరు శ్రీ పి పి శ్రీ వాస్తవ ఆ సమావేశంలో చెప్పారు.

మికోయాన్‌కు అస్వస్థత

మాస్కో, మే 24, (రాయిటర్)

సోవియట్ ప్రథమ ఉపప్రధాని శ్రీ అనాస్తాస్ మికోయాన్ (67) తీవ్ర ఇన్ఫ్లూయెంజాకు గురియై అస్వస్థతలో తేర్పబడుట విశ్వసనీయ వర్గాలద్వారా నేడిక్కడ తెలిసినది

పోప్‌కు అస్వస్థత

వాటికన్‌సిటీ, మే 22 (ఎ పి)

పోప్ జాన్ అస్వస్థత కారణంగా నేడు భక్తులకు దర్శనం ఇవ్వలేదు కాని తన గదిలోని కిటికీ నుండి వారికి ఆశీర్వచనాలు తెలిపారు.

గత సంవత్సరంకన్నా ఎగుమతుల పెరుగుదల

కలకత్తా మే 22.

కలకత్తాలోని వాణిజ్య సమాచార గణాంక శాఖలో నేటి వరకు అందిన సమాచారాన్నిబట్టి 1963 ఏప్రిల్ మాసంలో వ్యాపారపు వరుకుల విషయంలో ప్రయివేటు ప్రభుత్వరంగాల్లపై విదేశాలలో భారత వాణిజ్యం విమాన సముద్ర, భూ మార్గాలు మూడింటిలోనూ కలిపి ఈ క్రింది విధంగా ఉన్నదని తెలుస్తున్నది.

ఎగుమతులు—రూ 58 53 లక్షలు తిరిగి జరిగిన ఎగుమతులు రూ 48లక్షలు దిగుమతులు—రూ 8898 లక్షలు.

వ్యాపార శేషం—రూ 2580 లక్షలు.

టీబెట్టు, భూటాను, సిక్కింలతో జరిగిన వ్యాపారం, లక్షద్వీప మినికాయ్ అమిను దీవులలో జరిగిన వ్యాపారాలకు సంబంధించిన లెక్కలు పై మొత్తాలలో చేర్చలేదు గోవా, డామన్ డయ్యూలు అండమాను నికోబార్ దీవుల వ్యాపారపు లెక్కలను మొట్టమొదట సారిగా పై మొత్తాలలో చేర్చడం జరిగింది. ఇక నేపాలు విషయంలో విమానాల ద్వారా జరిగిన వాణిజ్యం కాలాకులెక్కలు మాత్రమే పై మొత్తాలలో చేర్చడం జరిగింది ధృవీకరణ నిమిత్తం కస్టమ్సు శాఖకు తెలియచేయబడినప్రయివేటు వ్యాపార వరుకుల విలువలను, ఇతర వర్తుబాట్లు జరగవలసి ఉండి ప్రభుత్వ స్టోర్సులలో నిలువ ఉన్న సరుకుల విలువలమొత్తాలు పై మొత్తాలలో చేర్చలేదు

ఈ విషయాలు వాణిజ్య సమాచార గణాంకశాఖ కలకత్తా నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడి చేసింది.

ప్రతిక్షణమూ విలువైనదే

దృఢనిశ్చయముతో కృషిచేయండి

పాంజిమ్‌లో ఆనందోత్సాహాలు

ప్రధాని నెహ్రూ రాక సందర్భంగా నేడు అధికారిక సెలవు లభించినందున గోవా రాజధాని పాంజిమ్ నేడు ఆనందోత్సాహాలతో తులతూగినది.

పాక్-చైనా సరిహద్దు ఒప్పందం

అమలు జరుపడంలో పెకింగ్ కాలయాపన

కరాచీ మే 22 (పి టి ఐ)

గత నూర్పు మాసం చైనా-పాకిస్తాన్ దేశాల మధ్య కుదిరిన సరిహద్దు ఒప్పందం పై అమలు మంద డిగా జరుగుతున్నందుకు పాకిస్తాన్ ఫిర్యాదేమీ చేయడంలేదని పాక్ విదేశాంగ మంత్రి శ్రీ జుల్ఫికార్ అలీఖాన్ భుట్టో నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో అన్నారు

ఒప్పందం ప్రకారం పాకిస్తాన్ తూర్పుభాగంగా చైనా ఒప్పుకొన్న ప్రాంతాన్ని వారు ఖాళీ చేశారా అని పత్రికా విలేకరులు ప్రశ్నించగా శ్రీ భుట్టో పై విధంగా అన్నారు.

సరిహద్దు ప్రాంతంలో అవసర సర్వే కార్యక్రమాలు జరుగుతున్నాయని, త్వరలోనే ఆ ప్రాంతాన్ని పాకిస్తాన్ స్వాధీనం చేయగలమని పై వారాన్నారు చెప్పి వస్తు అయిన అన్నారు

రేపే బి.ఎ, హెచ్.ఎస్.సి మరీపర్సెంట్ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు మే 23.

బి ఎ (పార్టు I) హెచ్ ఎస్ సి మధ్యవర్తుల పరీక్షా ఫలితాలు శుక్రవారం నాటి సంచికలో వెలువడగలవు

విజయవంతంగా "కాస్మాస్-17" ఉపగ్రహ ప్రయోగం

మాస్కో మే 22 (ఎ యఫ్ పి.)

రష్యా నేడు "కాస్మాస్-17" కృత్రిమ ఉపగ్రహాన్ని విజయవంతంగా భూమి కక్ష్యలో ప్రవేశపెట్టినట్టు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

రోదసీ పరిశీలనకు తోడ్పడే పరికరాలు భూమిచుట్టూ ప్రవేశించినా ఈ ఉపగ్రహంలో ఉన్నట్టు సోవియట్ అంతరిక్ష పరిశోధనా కార్యక్రమం క్రింద నేటి ప్రయోగం జరిగినట్టు టాస్ వివరించింది ఈ స్పూత్నిక్‌లోని పరికరాలు పక్కాగంగా పని చేస్తున్నట్టు కూడా ఈ ప్రకటన పేర్కొన్నది,

గోవా ప్రత్యేక ప్రతిపత్తికి భంగంరాదు

పాంజిమ్ సభలో ప్రధాని ప్రకటన

పాంజిమ్, మే 22 [పి.టి.ఐ.]

ఇండియన్ యూనియన్‌లో గోవా ప్రత్యేక పాంతంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రకటించారు,

"నేను ఇదివరలోనే చెప్పినటు గానట్లే ఇది గోవాసంస్కృతి కూడా గోవాకు ప్రత్యేకతను తెకూర్చే లక్షణాలున్నాయి. ఆ ప్రత్యేక వ్యక్తిత్వాన్ని తొలగించివేయడం శోచనీయ మే కాగలదు" అని ప్రధాని నెహ్రూ అన్నారు.

నేడిక్కడ కలపాలో క్రికెట్ గ్రౌండ్స్‌లో 20 వేల మంది ప్రజలు పాల్గొన్న బహిరంగ సభలో ప్రధాని నెహ్రూ ప్రసంగించారు. పార్లమెంటు సభ్యుడు డాక్టర్ పి. డి. గైటాండే ఈ సభకు అధ్యక్షత వహించారు

గోవా ప్రజలపై వారి అనుమతికి విరుద్ధంగేదేనీ యద్దాలనే సంకల్పం కేంద్రప్రభుత్వానికి లేదనీ ప్రజలేకాము లోరే నూర్పులు చేసుకోవచ్చునని ప్రధానిఅన్నారు.

భారతదేశం విభిన్న శీతోష్ణస్థితులు మతాలు. భాషలతో కూడుకొన్నదని అయితే ఈ వైవిధ్యంలోనే ఏకత్వ వాహిని అంతర్లీనంగా ఉన్నదనీ, భారత సమైక్యత అమూల్యమని ప్రధాని అన్నారు.

భారత సాంస్కృతిక సంప్రదాయం సహనాన్ని ఉద్బోధిస్తున్నదనీ ఆలోక చక్రవర్తి శిలాశాసనాలను ఉదహరిస్తూ ఒకరి మతాన్ని ఒకరు గౌరవించాలని ప్రధాని అన్నారు.

భారతీయ సంప్రదాయంలోని విస్తారం ఉన్నది. అలాంటి పరిస్థితిలో మహారాష్ట్ర భాషలో దానికి పోటీ పెట్టి కలహాలకు దిగడం అర్థరహితమని అన్నారు.

గోవా సరిదర్శించాలనే కుతూహలం ఎంతో కాలంనుండి తనకు ఉన్నదని విముక్తి పొంది మాతృదేశం పునస్వా

(మిగతా 6వ పేజీలో)

బొకారోపై త్వరలో అమెరికా నిర్ణయం

శ్రీ సుబ్రహ్మణ్యం ఆశాభావం

న్యూఢిల్లీ, మే 22 (పి టి ఐ)

బొకారో ఉక్కు కర్మాగారం నిర్మాణానికి సహాయం చేసే విషయమై అమెరికా ప్రభుత్వం త్వరలో నిర్ణయం గైకొనగలదని తమ ఆశాభావాన్ని కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు పునరుద్ఘాటించారు

నేడిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటిస్తూ, అమెరికా ప్రభుత్వం ఈ విషయమై నిర్ణయం ఎప్పుడు గైకొనేదీ తనకు తెలియదనీ, అయితే బొకారోపై ఇటీవల ప్రెసిడెంటు కెన్నెడి ప్రకటన ఆశాజనకంగా ఉన్నదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

విలేకరులు పదేపదే ప్రశ్నించగా బొకారో తృతీయ ప్రణాళికలో వాలుగల ఉక్కు కర్మాగారంగా వెలకొనగలదని ఉత్పత్తి మాత్రం వాలుగల ప్రణాళికలో ప్రారంభం కాగలదని ఆయన వివరించారు.

బొకారో కర్మాగారం నిర్వహణకై నెలకొల్పుతున్న కొత్తగా పెనిఫ్రూగా ప్రభుత్వానికి చెందినదే కాగలదని ఆయన స్పష్టీకరించారు.

బొకారోలో అమెరికన్ భాగస్వామ్య విషయం ప్రశ్నించగా అలాంటి ప్రతిపాదన లేదని ఇదివరకే స్పష్టం చేయడం జరిగిందని ఆయన అన్నారు.

దేశీయ పెట్టుబడిదారులకు బాటా కల్పించే విషయం ప్రశ్నించగా అది ఆచరణ సాధ్యంకాదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

బొకారో కర్మాగారం యాజమాన్యం విషయం ప్రస్తావిస్తూ ఆవిషయంలో తాను నిర్ణయానికి రాలేదని కర్మాగారాన్ని సమర్థతతో నిర్వహించడం ఎలాగవేదే ప్రధానసమస్య అని ఆయన అన్నారు.

తాజావార్తలు

వాషింగ్టను మే 22 ఎ యఫ్ పి

ఇండియాకు అమెరికా ఇతోధికంగా సైనికసహాయంచేసుందని ఈవిషయమై కామన్వెల్త్ దేశాలతో సంప్రదింపులు కొనసాగుతాయని ప్రెసిడెంటు కెన్నెడి నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటించారు.

ఆఫ్రికా రాజ్యాల శిఖరాగ్ర మహాసభ ప్రారంభం

అడిస్ అబాబా మే 22 (ఎ యఫ్ పి)

ఆఫ్రికా దేశాలన్నిటికీ ఒకే సంస్థను నెలకొల్పే సదస్సుందిగా ఆఫ్రికన్ రాజ్యాలఅధిపతులకు విజ్ఞప్తిచేసూశిఖరాగ్ర సమావేశాన్ని ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ నేడు ఇక్కడ ప్రారంభించారు.

ఆఫ్రికా దేశాల అనైక్యతకు స్వస్తి చెబుతూ "ఆఫ్రికా అంతటికీ ఒకే సంస్థ అవశ్యకం ముక్తకంఠంతో మనమందరం ఆ సంస్థ ద్వారా వ్యవహరించవచ్చు" అని అయన అన్నారు.

అత్యధికరాజ్య సమితి ఆశయాలకు అనుగుణంగా ఉండే ఆఫ్రికన్ చార్టర్‌ను ఆమోదించ వలసిందిగా ఆ రాజ్యాల అధిపతులకు ఆయన విజ్ఞప్తి చేసారు.

"ఆఫ్రికను చార్టర్‌ను ఆమోదించవిదే ఈ మహాసభ సమావేశం జరగడం చార్టర్ విషయంలో మహాసభ విఫలమైతే ఆఫ్రికాపట్ల తమకు మన బాధ్యతల నిర్వహణలో విఫలమైనట్లే" అని ఆయన అన్నారు. శిఖరాగ్ర సభ విజయవంతం కావాలని శుభాకాంక్షలను తెలుపుతూ అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడి రష్యా ప్రధాని క్రుశ్చేవ్ సందేశాలు పంపారు

ఇండియా చైనాలకు విజ్ఞప్తి

బాండుంగ్ మహాసభ సూచించిన

(మిగతా 6వ పేజీలో)

పంచాంగం

గురువారం

23-5-1963

శ్రీ శోభకృత్తు సం॥ వైశాఖ బహుళ అమావాస్య ఉదయం 9-31 వరకు, కృత్తిక నగలు 12-38 వరకు వర్జ్యం రాత్రి 2-51 మొదలు 4 21 వరకు పాడ్యమి తిథి

వ్యాపారులకు - వెండి బంగారాలు రాతి సూలు తేజి వ్రత్తి సూలు తేజి సూచి దినుసులు తేజ మిరియాలు ధాన్యాలు తేజి

రైతులకు:- మరణ మోగము ఉట చేత వ్యవసాయపు పనులకు ముంచిదికాదు

ముంచిచెడలు:- అధికారులతో వ్యవహారించుటకు స్థిరాస్తి పరిష్కారాలకు యత్నములకొనుటకు అమ్ముటకు ప్రయాణాలకు పెట్టుబడులకు చర్చలకు ముంచిదికాదు అల్పులను దూరంగా ఉంచడి

అదృష్టసంఖ్యలు:- 5-8-4

ఆంధ్రభూమి

గురువారం మే 23, 63

పాలకవరమినైనా కిళ్ళు తెరుస్తుందా?

అమోఘ ఫరూఖాబాద్ ఉపఎన్నికల ఫలితాలు, విజయం పొందినడాక్టర్ లోహియా ఆచార్య కృపలానీలకు కూడా ఆశ్చర్యం కలిగించి ఉండాలి పాలకవర్గమైన కాంగ్రెసుపార్టి చూపిన పటుదలం చేసిన ఏర్పాట్లూ ముఖ్యంగా ఆచార్య కృపలానీపట్ల చూపిన ద్వేషం- అన్నీ కలిపి అతి వీరభయంకరమైన బృహద్రూపం దాల్చి కృపలానీ ఓడిపోవడం అనివార్యమనే అభిప్రాయం అందరికీ కలిగించాయి పోలింగు పూర్తయిన మరుపాడు కాంగ్రెస్ పై కృపలానీ చేసిన ఆరోపణలు విందే. ఓడిపోబోతున్న అభ్యర్థి చేసే ఆక్రందనవలె ధ్వనించిది పోలింగు జరిగిన తరువాత మాత్రం కాంగ్రెసు అభిజ్ఞులు నిక్కు నలుముతూ పోటీ తీవ్రంగానే ఉందని అంగీకరించే సరికి వృద్ధుడైన హాఫీజ్ గారు కొద్ది మెజారిటితో నెగ్గుతారనిపించింది.

హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ ఘోరంగా ఓడిపోయారు. ఘోరాతిఘోరమైన పరాభవం పొందారు. కాంగ్రెసువారి కుటిల కుత్సిత ప్రచారంలో నిష్కారణంగా అవమానానికు గురియైన ఆచార్య కృపలానీ బ్రహ్మాండమైన విజయాన్ని సాధించారు.

అలాగే డాక్టర్ కేస్కర్ రెండవసారి కూడా ఓడిపోయారు డాక్టర్ లోహియా కొట్టిన దెబ్బకు దిమ్మ తిరిగేటట్టు పడిపోయారు "కేస్కర్ ను గెలిపించండి!" అని నెహ్రూ అభ్యర్థించినా ప్రజలు వినిపించుకోలేదు.

అమ్రోహా ఫరూఖాబాద్ ఉపఎన్నికల ఫలితాలు పాలకవర్గ అవినీతి విధానాలకు చెంపపెట్టు. అవకాశవాదానికి గుణపాఠం. పాలకవర్గ నాయకుల దురహంకారానికి శృంగభంగం; మాటలతో, మాయోపాయాలతో ప్రజలను మోసగించడానికి కూడా ఒక హద్దుంటుందనీ యికనైనా తెలుసుకోవలసిందని ప్రజలు చేసిన ఒక హెచ్చరిక.

ఉపఎన్నికల ఫలితాలు అక్కడి ప్రజలరాజకీయ ప్రాజ్ఞతకు నిదర్శనం కేంద్ర మంత్రి వరేణ్యుల అధికార ప్రదర్శనను చూసి ప్రజలు భయపడలేదు కమ్యూనిస్టు పార్టి కొంగు పట్టుకు వేళ్ళాడుతూ అభ్యుదయ దృక్పథం అంటుసుగు కింద కమ్యూనిజాన్ని ప్రచారం చేసే బోగాయి ఢిల్లీ కోవురంగు నీతికల చేసి దుష్ప్రచారాన్ని లొంగిపోలేదు. అమ్రోహా నియోజక వర్గ ముసిమ్ వోటర్లు ప్రత్యేకంగా భినందనీయులు. కాంగ్రెసు పార్టి మొదట తాను నిర్ణయించిన అభ్యర్థిని వెనక్కు తోసి ఆఖరి నిముషాన హాఫీజ్ మహమ్మద్ ను ముగ్గులో నిలబెట్టడంలోని కుటిల పన్నాగాన్ని ముస్లిమ్ వోటరు గ్రహించారు. కనుక వే కృపలానీకి అన్ని ఓట్లు మెజారిటీతో గెలిపించారు.

నిజమైన మత సంకుచిత తత్వాన్ని ప్రదర్శించి దెవరు? పండు ముదుసలియైన హాఫీజ్ సాహెబ్ ను నిలబెట్టిన కాంగ్రెస్ దా? మతతత్వానికి అతీతంగా ఉండి కృపలానీకి వోటు వేసిన ముస్లిమ్ వోటర్లదా? కృపలానీ పేరును వ్రాయవలసి వచ్చినవుడలా "ముదుసలి ఆచార్య" అంటూ విధిగా చేరే, కెవుపతికల పేర్ల బుద్ధిని ఏమనుకోవడం? ఆ పత్రికలను వెనుక నుండి ప్రోత్సహించిన వారెందరు పాలకవర్గ వాలుద్దుల "నీతి" ఏ రకానిది? కృపలానీ "ముదుసలి" యైతే హాఫీజ్ సాహెబ్ మరి "పండు ముదుసలి" కాదా? ఆ మాట కొస్తే మన పాలక వర్గపు పెద్దల సగటు వయస్సు ఎంత?

—"చెప్పవయ్యా నువ్వు నిక్కమాగ్గా!"

ఆచార్య కృపలానీకి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేయడానికి కాంగ్రెస్ పెద్దలు అవలంబించిన కార్పణ్య చర్యలను యీమధ్యనాత్రపు రాజకీయ నీతి ఉన్న వారెవరూ సహించరు ఇంతకూ వృద్ధ ఆచార్యుడు చేసిన నేరం ఏమిటంటే కృష్ణ మీనన్ విధానాలు దేశభద్రతకు ప్రమాదకరమని హెచ్చరించడం. చివరకు కృష్ణమీనన్ విధానాల్నే తప్పు అని రుజువై కృపలానీ హెచ్చరికలు సమంజసమైనవని అనంతర పరిణామాల వల్ల తెలింది. స్వాతంత్ర్య పోరాటంలో కృపలానీ చేసిన త్యాగం ఎవరి త్యాగానికన్నా తక్కువది? అలాగే డాక్టర్ లోహియా రాజకీయాలెటువంటివైనా స్వార్థ రహిత దేశభక్తిలో అభ్యుదయ పోయత్నంలో ఆయన ఎవరికి తీసిపోతాడు?

నిస్పృహలో నుండి కలుకున్న సరువాత కాంగ్రెస్ పెదలు కొన్ని గడుసు పనులు అనివార్యంగా చేసారు. లోహియాను అంతంతగావదలి పెట్టి తమ ద్వేషాన్నంతా కృపలానీపై కక్కుతారు. కృపలానీ విజయం అభివృద్ధి నిరోధక శక్తులకు విజయమల్, జనసంఘం వంటి రియాక్షనరీ పార్టీలు అతనికి సహాయం చేశాయనీ ప్రచారం చేస్తారు. ఇప్పటికైనా కళ్లు తెరవకుండా అలాంటి ఆత్మవంచనే చేసుకుంటే నష్టం కాంగ్రెస్ పెద్దలదే.

ప్రజలు అభ్యుదయ దృక్పథానికి వ్యతిరేకంగా వోటు చేయలేదు. కలకలాలం గొంతెత్తి మందగా ఉండిపోవడం వాళ్ళకూ కష్టమే కనుక రెండు విషయాల పట్ల నిరసన తెల్పుతూ వోటు చేశారు. ఒకటి: కాంగ్రెస్ పార్టికి ఎముకల వరకూ పట్టేసిన పచి అవకాశవాదం. నానాటికీ ప్రజలకది దుర్భరంగా ఉంది. కాంగ్రెస్ పెద్దలు పైకి వల్లించే శ్రీ రంగనీతులకూ, లోలోపల చేసే అనీతి పనులకూ ఎక్కడా సంబంధం లేదు ఆ సంగతినే అమ్రోహా ఓటర్లు తెలియ చేశారు. ఇక రెండు: కృష్ణమీనన్ కెడీ మాలవీయాలు ముఠా పట్ల ప్రజలకు విశ్వాసం లేదు ఆ ముఠా వారి రాజకీయ పన్నాగాలు, ప్రవర్తన, ప్రజలకూ ఆందోళన కరంగా ఉన్నాయి. ఉపఎన్నికల ఫలితాల మీద వ్యాఖ్యానించడానికి ప్రధాని నెహ్రూ నిరాకరించారు ఐనప్పటికి ప్రజలు యిచ్చిన తీర్పును ఆయన అర్థం చేసుకుని. కాంగ్రెస్ పార్టి నుండి రాజకీయ అనీతిని, అవకాశవాదాన్ని తొలగించడానికి సత్వర చర్యలు తీసుకోవాలి. ఉత్తమ ప్రజాస్వామ్య సంప్రదాయాలు రక్షించబడాలంటే, కేస్కరు గారు—రెండుసార్లు చిత్తుగా ఓడిపోయిన కేస్కరు గారు- కొంత కాల అజ్ఞాతవాసంలో ఉండాలి. అంత ఘోరంగా ఓడిపోయి పరాజయ నిశాసాన్నకోలో యిన హాఫీజ్ సాహెబ్ రాజీనామా చేయాలి. కేడీ మాలవీయా కూడా ఐచ్ఛికంగా మంత్రి వర్గం నుండి తప్పుకోవడం యుక్తం అలా కాకుండా వీరిద్దరూ మొండిగా నదవులు పట్టుకు వేళ్ళాడితే ప్రజాస్వామ్యపు నిలువలవే కక్కరిచిన వారవుతారు. కేంద్ర మంత్రి వర్గంలో కూలంకషమైన మార్పులు రావలసిన సమయం ఆసన్నమైనది

సిరిమావోతో చర్చల అనంతరం సింహళ రాయబారి పెరెదా పెకింగ్ ప్రయాణం

కొలంబో మే 22 (పి టి ఐ)

కొలంబోలో జరిగిన కీలక ఇక్కడికి వచ్చిన పెకింగ్ లోని సింహళ రాయబారి శ్రీ ఎ బి పెరెదా చేటిలాతో పెకింగ్ ప్రయాణమై వెడుతున్నారు

ప్రధాని శ్రీ ఎస్-లై వద్ద నుండి శ్రీమతి సిరిమావో బండారునాయకేకు లేఖ తీసుకొని వచ్చిన శ్రీ పెరెదా చైనా ఇండియా సరిహద్దు వివాదంలో తాజా పరిణామాలపై అమెతో చర్చలు జరిపారు.

పెకింగ్ వెళ్ళిన తర్వాత భారత చైనా దేశాల మధ్య సరిహద్దు వివాదాలు పరిష్కరించే ప్రయత్నంలో శ్రీ పెరెదా చౌ ఎన్-లైతో చర్చలు కొనసాగిస్తారు

జూన్ 2వ తేదీన అజ్ఞాతవాసంనుండి ఫతేసింగ్ రాక

న్యూఢిల్లీ. మే 22 (పి టి. ఐ.)

ఒక నెల రోజులకిత్రం కన్నించకుండా మాయమైపోయిన అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ జూన్ 2 వ తేదీ తమ అజ్ఞాతవాసాన్ని వీడి బయటికి వస్తారు.

శ్రీ ఫతేసింగ్ కు సన్నిహితుడైన అకాలీ నాయకుడు శ్రీ లక్ష్మణ్ సింగ్ జిల్ వేడిక్కడ పత్రికాగోష్ఠిలో పై సమాచారం తెలియజేశారు.

సంత్ ఫతేసింగ్ దేశం జాతి శ్రేయస్సును కోరి ఏకాంతంలో ఈనెల రోజులనుండి దైవప్రార్థన చేస్తున్నారని ఆయన అన్నారు.

ఎక్కడనున్న సంగతి ఆయన తెలుపనిరాకరించారు.

సంత్ ఫతేసింగ్ మాటనపై గురుద్వారా ప్రబంధక సమితి అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ తేజ్ సింగ్ పై గ్యాస్టర్ కాలాసింగ్ అనుయాయులు అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడానికి చేస్తున్న యత్నాల్ని గురించి వ్యాఖ్యానిస్తూ వారు సంత్ ఫతేసింగ్ రాజకీయ రంగంనుండి కాస్కాలికంగా నిష్క్రమించడంవల్ల లాభం పొందజూస్తున్నారని శ్రీ లక్ష్మణ్ సింగ్ అన్నారు.

ఈ అవిశ్వాస తీర్మానంపై ప్రతిపాదనలవల్ల సంత్ ఫతేసింగ్ ప్రమాదం అందోళన పెడడం లేదని శ్రీ జిల్ తెలిపారు.

వికారాబాదులో పంచాయితీ ప్రజల శ్రమదానం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాలాబాదు, మే 22

వికారాబాద్ పంచాయతి సమితి సర్వసభ్య సమావేశం శ్రీ ముద్దా వీరమల్లయ్య అధ్యక్షత క్రింద జరిగింది

కర్పూరపల్లి పంచాయితీ ప్రజలు శ్రమదానంచేసి 3 ఫర్లాంగుల రోడు వేశారు. వెనక పడిన జాతులజాతి ఉపయోగకోసం నూతన తన్నకాలికి రూ 13.25 లు వెచ్చించారుఅంపల్లి అలంపల్లి ధన్యారం. మొదలైన గ్రామాలలో వ్యవసాయ చారులకు ఎద్దులు సరఫరా చేశారు. మధ్యాహ్న భోజన కేంద్రాలు నెలగొల్పారు.

రాజకీయ పర్యావలోకనం

రాష్ట్ర రాజకీయాలలో మార్పులపై ఊహాగానాలు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో కారణ పరిమాణాల మార్పుల గురించి పత్రికలలో యిటీవల ఊహాగానాలు వినిపించగా బయలు దేరాయి రాష్ట్రమంత్రి వరంలో మార్పు తేవడానికి రాష్ట్ర కాంగ్రెస్ లోని పోటీ వర్గాలు ప్రతిపాదనలు చేసున్న ఎత్తుగడలంటూ రకరకాల వుహాగానాలు ముమ్మరంగా బయలు దేరుతున్నాయి. కాంగ్రెసు మధ్యవర్తిత్వాలు మాత్రం మార్పులు జరుగుతాయనే మాత్రం లోగడవుహాగానాలు ప్రచారం చేయగా ప్రస్తుతం ఊహాగానం మంత్రి వర్గంలో కూడా మార్పులు తథ్యమనే ధ్వనింప చేస్తున్నది

ఈ వుహాగానాలకు వార్తలకు ఆధారం ఏమైనా వున్నదా? అందులో వాస్తవికత ఎంత వరకూ వున్నదీ? ఇట్టి వుహాగానాలు లేదీ యడం వల్ల ఫలితం ఏమిటి?

అసలు నిజమేమిటో ఎవరికీ తెలియనటులేదు ఈ వుహాగానాలతో ముడిపెట్టబడిన యిద్దరు ప్రముఖ నాయకులు లేకపోతే ప్రస్తుత గమనించతగది రాష్ట్ర రాజకీయ రంగంనుంచి దూరం చేసే వుద్దేశ్యంతో తమకు గమ్మగిరి యిస్తామన్న వార్త నిజంకాదని శ్రీ నీలం సంజీవరెడ్డి లేదిన ప్రకటన రాష్ట్ర రాజకీయ రంగంలో కాస్త తిరిగి ప్రవేశించకున్నారన్న పత్రికల వార్తలను ఖండిస్తూ శ్రీ సంజీవయ్య లేదిన ప్రకటన గమనించదగది రాష్ట్ర రాజకీయ రంగంనుంచి దూరం చేసే వుద్దేశ్యంతో తమకు గవర్నరుగిరి యిస్తామన్న వార్త నిజంకాదని శ్రీ నీలం సంజీవరెడ్డి లేదిన ప్రకటన రాష్ట్ర రాజకీయ రంగంలో కాస్త తిరిగి ప్రవేశించకున్నారన్న పత్రికల వార్తలను ఖండిస్తూ శ్రీ సంజీవయ్య లేదిన ప్రకటన గమనించదగది రాష్ట్ర రాజకీయ రంగంలో ప్రవేశించడానికి ముందు మనకు తెలిసినంతవరకూ శ్రీ సంజీవ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ మెజిస్లేచరు పార్టీ సభ్యులలో అసంతృప్తి వ్యక్తంచేసి బలీయమైన ఎత్తుగడగాని ఉద్యమంగాని వున్నట్టు కన్పించదు రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగాగాని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిత్వం గురించిగాని ఏ వరం కూడా ప్రత్యక్షంగాగాని పరోక్షంగాగాని సవాలు చేయలేదు ఆయనను గద్దెమంచి దింపడానికిరహస్యకుట్ర ఏదో జరుగుతూంటే తప్ప ఈ వుహాగానాలను నమ్మ పొద్దాం కాదు.

ముఖ్య నాయకులిద్దరూ నిర్దుష్టమైన పద్ధతులద్వారా తమ అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడించినప్పుడు ఈ వుహాగానాలకు వార్తలు అధికార శాంతగల మరొక వ్యక్తి సరంగాగాని ప్రామాణికంగాగాని జరుగుతున్నాయా? ఈ సందర్భంలో శ్రీ కొత్తపల్లి రామయ్య పేరు వినవస్తున్నది. కాంగ్రెసు అధ్యక్షుని రాష్ట్ర పర్యటనలో శ్రీ రఘురామయ్య పేరు వినపడుతుంది. ప్రభుత్వ వ్యవహారాలలో కులతత్వ తత్వాలు బలంగా వున్నాయని శ్రీ రఘురామయ్య తమ ప్రసంగాలలో తరుచుగా పేర్కొనడం ఉద్యోగాల ప్రమోషన్ల విషయంలో కొన్ని కులాలకు చెందిన వారికే అనుకూలంగా జరుగుతున్నాయని విమర్శించడం ప్రజాస్వామిక ప్రభుత్వం ప్రజావాణిని పాటించాలని హితవు చెప్పడం మొదలైన మాటని బట్టి శ్రీ రఘురామయ్య

(మిగతా 4 వ పేజీలో)

సి. వి. హెచ్. రావు

దూరమూ అయినవని స్పష్టంగా తెలిసింది.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటీవల ఒకటి రెండుసార్లు తనకు ఢిల్లీకి వెళ్ళాలనికి యిష్టంలేదని. అక్కడి వాతావరణం తనకు సరి పడనిచెప్పారు అయితే "ధ్యుక్త ధర్మో నిర్వాణాలలో అది అవసర మైతే తన్నని పరిస్థితుల్లోనూ అట్టి పరిపాలన వస్తే శ్రీ సంజీవ రెడ్డి తమ ఉద్దేశ్యాన్ని మార్చుకోవచ్చు అట్టి అవకాశం లేదని ఆయనకూడా చెప్పరేమో?

బలీయమైన ఉద్యమం లేదు

ఇంతో దృష్టితో పరిశీలిస్తే మంత్రి వర్గంలో మార్పులు రాగలవన్న వార్తలను నమ్మడం కష్టంగానే వుంది మనకు తెలిసినంతవరకూ శ్రీ సంజీవ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ సభ్యులలో అసంతృప్తి వ్యక్తంచేసి బలీయమైన ఎత్తుగడగాని ఉద్యమంగాని వున్నట్టు కన్పించదు రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగాగాని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిత్వం గురించిగాని ఏ వరం కూడా ప్రత్యక్షంగాగాని పరోక్షంగాగాని సవాలు చేయలేదు ఆయనను గద్దెమంచి దింపడానికిరహస్యకుట్ర ఏదో జరుగుతూంటే తప్ప ఈ వుహాగానాలను నమ్మ పొద్దాం కాదు.

ముఖ్య నాయకులిద్దరూ నిర్దుష్టమైన పద్ధతులద్వారా తమ అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడించినప్పుడు ఈ వుహాగానాలకు వార్తలు అధికార శాంతగల మరొక వ్యక్తి సరంగాగాని ప్రామాణికంగాగాని జరుగుతున్నాయా? ఈ సందర్భంలో శ్రీ కొత్తపల్లి రామయ్య పేరు వినవస్తున్నది. కాంగ్రెసు అధ్యక్షుని రాష్ట్ర పర్యటనలో శ్రీ రఘురామయ్య పేరు వినపడుతుంది. ప్రభుత్వ వ్యవహారాలలో కులతత్వ తత్వాలు బలంగా వున్నాయని శ్రీ రఘురామయ్య తమ ప్రసంగాలలో తరుచుగా పేర్కొనడం ఉద్యోగాల ప్రమోషన్ల విషయంలో కొన్ని కులాలకు చెందిన వారికే అనుకూలంగా జరుగుతున్నాయని విమర్శించడం ప్రజాస్వామిక ప్రభుత్వం ప్రజావాణిని పాటించాలని హితవు చెప్పడం మొదలైన మాటని బట్టి శ్రీ రఘురామయ్య

(మిగతా 4 వ పేజీలో)

నగరంలో వీధులకు నామకరణం చేయాలని విజ్ఞప్తి

టపా బట్వాడాలో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై పోస్టల్ అధికారుల వివరణ

[ఆంధ్రభూమి విలేకరి]

హైదరాబాదు మే 22

పోతరాలను పశాలంలో బట్వాడా చేయడానికి అనుకూలంగా నగరంలోని ముఖ్యమైన వీధులన్నిటికి పేర్లుపెట్టాలని మునిసిపల్ కార్పొరేషన్ వారిని తపాలాశాఖాధికారులు కోరారు.

నగరంలోని వీధులకు పేర్లు లేనందువల్ల తపాలా శాఖవారు ఉత్తరములు బట్వాడా చేయటంలో అనేక యిబ్బందులు పడవలసి వస్తూందని హైదరాబాద్ లోని పోస్టుఆఫీసుల సూపరింటెండెంటు శ్రీ వి. శివరామయ్య పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ అన్నారు

పురపాలక సంఘాధికారులు తమ అభ్యర్థనను అనుసరించి నగరంలో వీధులకు పేర్లు పెడుతున్నందుకు శ్రీ శివరామయ్య తమపంతృప్తిని వెలిబుచ్చారు

ఉత్తరాల బట్వాడా విషయంలో జరుగుతున్న అలస్యానికి కారణం చిరునామాలలో పోస్టు బోర్డులనెంబరు వేయక పోవటమేనని అయనఅన్నారు

అనేక సంవత్సరాల క్రితమే నగరంలో పోస్టు బోర్డులు ఏర్పాటుచేశారు దీనివల్ల ఉత్తరాలు శీఘ్రంగా బట్వాడా చేయటానికి వీలౌతుంది కాని అనేక వుత్తరాలకు పోస్టు బోర్డు నెంబరు లేవు అందువల్ల ఉత్తరాలు సరియైన గమ్యస్థానం చేరటానికి ముందు అనేక జోక్యములకు వెడుతున్నాయి దీని వల్ల సర్వజనసామాన్యం అలస్యం జరుగుతూంది

ఈ సమావేశానికి వచ్చిన జి. పి పోస్టుమాస్టర్ శ్రీ కె ఎస్. శర్మ హెడ్ పోస్టు ఆఫీసునకు ప్రతిదిన్న 4 000 ఉత్తరాలు వస్తున్నాయని చెప్పారు. వీటిలో వాలుగవ భాగం పోస్టు బోర్డులు వ్రాసివుండవన్నారు.

ఇటువంటి ఉత్తరాలను పరిశ్రమమైన చిరునామాలకు పంపటానికి ఆలస్యం కూడా అయి గాడుంది. సరికూడా అధికమౌతుందని ఆయన అన్నారు.

చేత ఉదయం అందిన 100 ఉత్తరాలు పరీక్షిస్తే వీటిలో ఎక్కువ తప్పిదంలేనివి ప్రభుత్వ శాఖలేయని ఆయన అన్నారు వెల్లడించారు జిల్లాలోని అధికారులు. హైదరాబాదులోని తమ పై అధికారులకు వాపే ఉత్తరాలలో ఆఫీసు పేరు హైదరాబాదు అని మాత్రమే వున్నాయని ఆయన తెలిపారు

పోస్టు శాఖాధికారులు పోస్టు బోర్డులు, వాటి నెంబరుగల హైదరాబాదు మ్యాపులు ముద్రించటానికి తర్జనలు పడుతొంటున్నారు. ఇవి పత్రికలకు పంచిపెట్టబడతాయి. ఉత్తరములు సశాలంలో చిరునామ దారులకు చేరటానికి, చిరునామా కొంద పోస్టుశాఖ వారి బోర్డు నెంబర్ కూడా వేయాలని ఆయన పరిశీలనాన్ని కోరారు.

ఉదయపు సమావేశములకు అందేటట్లుగా రోడ్ మీద పోస్టుపెట్టెలు పూచబడినవని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పారు నగరంలోని రైళ్ళు ఎక్కువ భాగం సాయంత్రంసమయాల్లో నడుతున్నాయి (రాత్రిళ్లు కాదు) అందువల్ల యిక్కడ కూడా పెద్ద పంచార పోస్టాఫీసు ఇతర పెద్ద పట్టణాలలోవలె, యిక్కడ ప్రయోగించకూడదని ఆయన సూచించారు.

మహబూబునగరం గ్రామదాన నిర్మాణ సమితి

మహబూబ్ నగర్. మే 22

మహబూబునగరంజిల్లా గ్రామదాన నిర్మాణసమితి సర్వ సభ్యసమావేశం సర్వ సేవా సంఘము ప్రతినిధి కె విశ్వనాథరెడ్డి అధ్యక్షతన 19వ తేదీన వాగర్ కర్నూలులోని జాతీయ ఉన్నతపాఠశాల ఆవరణలో జరిగింది

ఇందులో శ్రీ కొనంపాటి సత్యనారాయణ కార్యవర్గ అధ్యక్షులుగా శ్రీ డి. నర్సింగ్ రావు అడ్వకేటు కార్యదర్శిగా శ్రీ కె వి రెడ్డి శ్రీ మురళీధర్ శ్రీ పి మహేంద్రనాథ్ శ్రీ మంచి శేషయ్య కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు

జి వి మహబూబాబాద్ ప్రముఖ పోలీసు కేసులోనై ఉన్నానని వారి అనుచిత చర్యలు సంఘోద్దేశములకు విఘ్నంగాను అక్రమంగాను ఉన్నాయని వారి సంఘం సభ్యత్వం రద్దుచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

గ్రామదాన గ్రామముగ కొన్నాళ్ల లోగడ అభివృద్ధిగురించి ప్రభుత్వం వారు ఇవ్వవలసిన ఆర్థికసహాయానికి గాను తగు పథకాలను పెద్దవరచే సమిత్తమై సంఘాధ్యక్షులకి అధికారం ఇస్తూతీర్మానించవైనది

దక్షిణ కొరియా ప్రభుత్వాధినేతపై హత్యాప్రయత్నం

ఆరుగురి అరెస్టు

సియోల్. మే 23 (ఎ పి)

దక్షిణ కొరియాలో సైనిక ప్రభుత్వాన్ని కూల్చడానికి ఉద్దేశంతో జరిపిన పార్క్ చుంగ్ హీని హత్య చేయడానికి కుట్రపన్నారన్న ఆరోపణపై ఆరుగురు వ్యక్తులను అరెస్టుచేసినట్టు కేంద్ర రహస్య పోలీసులాఖ వెల్లడించింది.

ఈ నెల 18వ తేదీ సియోల్ స్టేడియంలో బహిరంగ సభలో జనరల్ పార్క్‌పై హత్యాప్రయత్నం జరగడానికి కొంచం ముందుగా ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారని పోలీసులాఖ పేర్కొంది.

సికిందరాబాద్ రేసుల స్టేక్స్ మొత్తాల హెచ్చింత

హైదరాబాద్, మే 22 (పి. టి. ఐ)

ఆగస్టు 15వ తేదీనాడు ప్రారంభమయ్యే సికిందరాబాదు గ్రాండ్ రేసులలో ముఖ్య ఆకర్షణలు స్టేక్స్ మొత్తాన్ని హెచ్చవించడం అదనంగా రెండు రేసులకు నిర్వహించడం.

స్టేక్స్ మొత్తాన్ని రు 2 53 550 నుండి రు 3 09 000కు హెచ్చించారు ఇరివరకు 8 రేసులుండేవి ఈ యేడు పది రేసులు నిర్వహిస్తున్నారు

ముఖ్య రేసులైన విజాంగోల్డ్ కప్ గవర్నర్ కప్ గెలిచిన గుర్రాలకు ఒకదానికి ఒంగార్ కప్ కాకరు 7 500 నగదుఇస్తారు. ఇదివరకు 6 వేల రూపాయలే ఇచ్చేవారు దీనివలని గవర్నర్ కప్ రు. 500 విలువ కలది ఉంటుంది విజాగోల్డ్ కప్ సెప్టెంబర్ 8వాడు గవర్నర్ కప్ సెప్టెంబర్ 22వాడు నిర్వహిస్తారు.

(6 వ కాలం తరువాయి)

ఉండేవి ఉన్నతమైన లక్ష్యాలు అవి ఉండేవి. పదవులతోపాటు పెనగులాట అనేది అవాడు లేదుకనక కులాలకు అతీతంగా జీవించేవారు. నేడుపరిస్థితులు మారాయి. వర్తమాన పోటీంగు సదుపాయంద్వారా అధికారాన్ని చేజిక్కించుకునే అవకాశం వచ్చేసరికి ఆయా జాతులు పదవీవ్యామోహులు తమ తమ కులాలవారిని సంఘటిత పరచి రంగంలోకిదిగారు. అంచేత కుల విద్వేషం పెరుగుతూందిగాని తరగడం ఎలాసాధ్యం? ఎవరైనా వాదేశ కెళ్ళి కులాలు పోవాలని ఉద్బోధిస్తే- దాని అర్థం ఒకటే తక్కువ కులాలవారి పెత్తనం పోయి తమ కులంవారికి పెత్తనం రావాలి. అంతకు మించి వేరే అర్థం లేదు

* * *

నేడు దేశాన్ని పరిపాలిస్తున్న మహా జాయకుల ఫోటో జాయకుల ఉన్న అధికారుల ఫోటో అధికారుల ప్రలోభాలు వెమకకమున్న చిత్తశుద్ధిని పరీక్ష చేయడానికి చిన్న గీటు రాయిని ఉపయోగిద్దాము. ఈ మండు వేసవి వైశాఖమాసంలో పరిశ్రమంగా వివాహ మహోత్సవాలు జరుగుతున్నాయి గాంధీజీ జాతీయులమని చెప్పుకునే పక్షు పెద్దలెందరో తమ పుత్రులకూ పుత్రికలకూ వివాహాలు వైభవోపేతులతో చేస్తున్నారు. వాటిలో ఒక్కటి-ఒక్కటనగా ఒక్కటి-పరాంతర వివాహం జరిగిందా? మచ్చుకైనా కాన రాదు. అలాంటి అవకాశమైనా వాటిలోకూడదు నాగాజా హోదాలలో కూడా పరవీపం వ్యత్యాసం ఉండని పరిస్థితిలోనే కాంధర్వాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. సంఘాన్ని పరిపాలిస్తూ మార్గదర్శకులు కావలసిన వారిలోనే కాన విపరం కొరవడి సంకుచిత్వంతో వ్యవహరిస్తున్నప్పుడు ప్రజలలో మార్పు ఎక్కడనుండి వస్తుంది? రాజకీయాలనూ సంఘాన్ని నేడు కుల తత్వం, యివ్వెప్పుడూ రెండే పరిపాలిస్తున్నవి.

—(గోరా)

"కాశ్మీర్ సమస్యపై బ్రిటన్ జోక్యంవల్ల కీడేకాని మేలు లేదు"

స్వతంత్ర ప్రతినిధివర్గం ప్రకటన

రావల్పిండి, మే 22 (పి టి ఐ.)

కాశ్మీర్ సమస్యా పరిష్కారంలో కామన్వెల్త్ దేశంగా బ్రిటన్ జోక్యం చేసుకోవడంవల్ల మేలుకన్నా కీడే ఎక్కువగా జరుగుతుందని బ్రిటిష్ లేబర్ పార్టీ ప్రతినిధివర్గం నిన్న ఇక్కడ ప్రకటించింది.

ముగ్గురు సభ్యులతో కూడిన ఈ ప్రతినిధి వర్గానికి జాన్ స్టాన్లీ నాయకుడు

రావల్పిండికి వెడుతూ మార్గంలోని లాహోర్‌లో విలేఖరులతో మాట్లాడుతూ, ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలలో బ్రిటన్ జోక్యం కలిగించకోరదని వారు అన్నారు.

భారతదేశమూ పాకిస్థానూ స్వయం నిర్ణయాధికారం ఒకదాని కొకటి పరిత్యజించాలనడం కూడదని వారు అన్నారు

కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయ హక్కు ఇండియాకు పశ్చిమ దేశాల ఆయుధ సహాయం గురించి విలేఖరులు పదేపదే వర్ణించగా పాక్ ప్రభుత్వం అభ్యర్థనపై ఉభయ దేశాలమధ్య వాణిజ్య సమస్యలను పరిశీలించే నిమిత్తం శాసిక్కుడికి పంపినట్లు వారు అన్నారు.

ముగ్గురు బర్మీస్ కమ్యూనిస్టు నాయకులు లొంగుబాటు

రంగూన్ మే 2 (పి. టి ఐ)

బర్మా కమ్యూనిస్టుపార్టీకి చెందిన ముగ్గురు ప్రముఖ నాయకులు నేడు ప్రభుత్వానికి లొంగిపోయారు వారి పేర్లు: బోయేటుట్, బోసీన్ ఔంట్, బోయేమాంగ్.

ఈ ముగ్గురు ఒక ప్రకటనచేస్తూ తాము మార్క్సిజం, లెనిజంలో విశ్వాసాన్ని కోల్పోయినామని అయితే పార్టీ నాయకుడు భాసిన్ శాన్ టున్ సు ఇతర నాయకులను ఒప్పించలేక పోయామని అన్నారు ఈ ప్రకటనను నిన్నరాత్రి బర్మారేడియో ప్రసారం చేసినది.

దేశానికి కావలసింది జాతీయైక్యత బర్మా విస్తర పరిత్యాగ సామ్రాజ్యవాద వ్యతిరేక స్వతంత్రం కలదని జాతీయాభివృద్ధికి అదే దోహదకారి అని తాము గుర్తించినట్లు వారుచెప్పారు.

రెడ్‌క్రాస్ కృషికి లార్డ్ హ్యూమ్ ప్రశంస

లండన్, మే 22

పెరిటోరీకు స్వాతంత్ర్యం వచ్చిన పిమ్మట అయా దేశాలలోని రెడ్ క్రాస్ సంఘాలు జాతీయ సంఘాలుగా కార్యకలాపాలను శ్వీకరించేటట్లు విద్ధం చేస్తున్నది. బ్రిటిష్ రెడ్ క్రాస్ సంఘం. విదేశాలలో రెడ్‌క్రాస్ నిర్వహించుతున్న ప్రధాన కార్యకలాపాలలో ఇదొకటని అంతర్జాతీయ రెడ్ క్రాస్ శతాబ్ది ఉత్సవ సమావేశంలో లండన్‌లో బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హ్యూమ్ చెప్పారు సమావేశానికి కామన్వెల్త్ దేశాల కమిషనర్లు హాజరు కావడాన్నిబట్టి కామన్ వెల్త్‌లో రెడ్ క్రాస్ ఎంతబలం ఉన్నది విశదమవుతున్నదన్నారు.

రాజకీయాలకు, మత విశ్వాసాలకు అతీతంగా వివిధ దేశాలలో పని చేస్తున్నది రెడ్ క్రాస్ - మానవ కార్యక్షేత్రాలలో కృషిచేసే పెద్దసంస్థలలో ఒకటిగా ఉండింది

మరి ఏర్పడగలదు లో నైతిక అంతర్జాతీయ సహకారం విఫలమైనా ఉండవచ్చు- అంతర్జాతీయ సహకారం వల్ల సాధించగలిగే మంచిని రెడ్ క్రాస్ నిరూపించేస్తుంది

రెడ్ క్రాస్ ప్రధాన వ్యవస్థాపకుడు హెన్రీడునంట్ కూడా పరిపాలన లక్ష్యాలకోసం పోరు లర్పించారు లార్డ్ హ్యూమ్.

హుగ్లీనది పడవ ప్రమాదంలో మృతుల సంఖ్య 28

కలకత్తా మే 22 (పి టి ఐ)

హుగ్లీనదిలో ఇక్కడికి 8 మైళ్ల దూరంలో వున్న ఖిదిర్పూర్ నదిలో నిన్న 45 మంది ప్రయాణికులను తీసుకొని వెడుతున్న బలకట్టు మునిగిపోయింది 28 మంది కనపడటం లేదు బహుశ వారు మునిగివుంటారని అధికార వార్తల వల్ల తెలుస్తుంది.

బలకట్టు మీద మిగిలిన 17 మంది యీదుకొని గాని పానికి ప్రజల రక్షణ చర్యల వల్లగాని బయట పడివుంటారు ఇద్దరు స్త్రీలను ఒకపురుషుణ్ణి అస్పష్టస్థితిలో చంద్రనగర్ లోని వైద్యశాలకు పంపారు.

పాయంతం వరకు మిగిలిన వారి కోసం గాలించారు కాని ఫలితం లేకపోయింది. మునిగి పోయిన వారి కుటుంబాల వారు లేదు బల్లకట్టు మీద ప్రయాణం చేసిన వారందరు నాలుగు మిలులలోను ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు.

రైల్వే ఉద్యోగుల కరువు భత్యం పెంచాలి

ఫెడరేషన్ అభ్యర్థన

కోయంబత్తూరు మే 22 (పి టి ఐ)

జీవితావసర వస్తువుల ధరల పెరుగుదల దృష్ట్యా రైల్వే ఉద్యోగుల కరువు భత్యమును వెంటనే పెంచాలని యిక్కడ రెండు దినాలనుండి జరుగుతున్న అఖిలభారత రైల్వే ఉద్యోగుల ఫెడరేషన్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు

ఈ సమస్యకును రైల్వే బోర్డుతోను మధ్యగల వివాదములను ట్రిబ్యునల్ పరిష్కారానికి పంపాలని కోరారు సి ఎస్.ఎం. సూచన సమర్థించి శాశ్వత ట్రిబ్యునల్‌ను నియమించాలని తీర్మానించారు. ఈ సమావేశానికి శ్రీ ఆర్. మల్లి అధ్యక్షత వహించారు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి 150 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు.

మధ్య ధరాసముద్రంలో అణ్వస్త్ర నిషేధానికి రష్యా ప్రతిపాదన

వాషింగ్టన్ మే 21 (ఎ పి)

మధ్యధరా సముద్రము నుండి అణ్వస్త్రాలను ఉపసంహరించాలని అమెరికాకు రష్యా ప్రతిపాదించినట్లు రాష్ట్ర వర్గాలవారు నేడు ఇక్కడ తెలిపారు ఈ ప్రతిపాదన ఒక ప్రచారపు ఎత్తుగడని అమెరికా అధికారులు పరిగణిస్తున్నారు.

మధ్యతీరణులనుండి అమెరికా పోలారిస్ నౌకలను ఉపసంహరించాలనేదీ ఈ ప్రతిపాదన ప్రధాన ఆశయమైనప్పటికీ వాటిస్థానంలో రాజ్యాల అణ్వస్త్ర బలం పెర్చాలను విషయంపై కొత్తగా ఇబ్బంది కల్పించడానికి రష్యా యత్నిస్తున్నట్లు కనిపిస్తున్నది.

రాయబారి పోలివినోవ్ ఈ ప్రతిపాదనను అందజేసారు

ఇండియా వాణిజ్యాభివృద్ధి కృషిలో తోడ్పడడానికి పశ్చిమ జర్మనీ సంసిద్ధత

బాన్, మే 22 (రాయిటర్)

పశ్చిమ జర్మనీకి భారతీయ ఎగుమతులను హెచ్చించే ఉద్దేశ్యంతో భారత రాయబార కార్యాలయానికి జర్మన్ ఆర్థిక మంత్రిత్వ శాఖకు మధ్య జరిగిన సుదీర్ఘ సంప్రదింపులు ఇండియా క్రియాత్మక సహాయం అందజేయగల మని జర్మన్ వాగ్దానంతో ముగిసినది.

చర్చలపై జారీచేసిన ఒక సంయుక్త ప్రకటన గత రెండేళ్లలో భారతజర్మనీ వాణిజ్యంలో సర్వజ్ఞ "సమస్యా వరం పరం"ను గురించి పేర్కొన్నది. తమ వాణిజ్యాభివృద్ధికి ఇండియా తన వాణిజ్యాభివృద్ధికి చేసుకునే ప్రయత్నాల పట్ల జర్మనీ సానుభూతి సహకారాలను అందజేయగలదు". అని ఆ ప్రకటన తెలిపింది.

ఇండియాలో పశ్చిమ జర్మనీ వాణిజ్యం ఉమ్మడిమార్కెట్‌లోని ఇతరఐదు సభ్యరాజ్యాలలో దాని వాణిజ్యంలో సగానికి సగం ఉన్నది

భారత జర్మనీలో వాణిజ్యంవల్ల ఉమ్మడి మార్కెట్‌లోని దేశాలతో కూడా ఇండియా వాణిజ్యం మెరుగవుతుంది

ఇండియా జర్మనీ సంభాషణలు "సుహృద్భావ వాతావరణంలోనే సాగినప్పటికి ఈ చర్చలలో సాధించిన అభివృద్ధిని భారత దృక్పథం పరిశీలించినప్పుడు గణనీయమైనదని అనడానికి వీలులేదు

బటర్‌వర్త్‌లో ఇద్దరు భారతీయుల అరెస్టు

బట్టర్‌వర్త్, కేప్ ప్రావిన్సు, మే 22 (రాయిటర్) ఇద్దరు భారతీయులపైన ఆరోపించిన ఇదివరకు ప్రధానాచార్యా నేరం. నేడు జోహాన్స్ బర్గ్ మేజిస్ట్రేటు కోర్టులో ఉపసంహరించ బడింది కాని వారి 90 దినాల డిటెన్షను నిబంధన క్రింద దక్షిణ అఫ్రికాలో తిరిగి అరెస్టు చేశారు.

అమోహా, ఫరూకాబాద్ ఎన్నికల ఫలితాలు: ప్రధాని నెహ్రూ మౌనం

న్యూఢిల్లీ, మే 22

అమోహా ఫరూకాబాద్ పార్లమెంటరీ నియోజక వర్గాల ఉప ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమిపై వ్యాఖ్యానించడానికి ప్రధాని నెహ్రూ నేడు నిరాకరించారు.

గోవాలో మూడు రోజుల పర్యటనకు ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్ళనున్న సమయంలో నిన్నటి ఎన్నికల ఫలితాలపై వ్యాఖ్యానించ వలసిందిగా విలేఖరులు కోరగా "నేను చెప్పేదేమీ లేదు" అని ప్రధాని అన్నారు.

విదేశ వ్యవహారాల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. కె. వెనూ ప్రధానికి వీడ్కోలు చెప్పారు.

పి యస్. పి., సోషలిస్టు నాయకుల హర్షం

లక్నో మే 22 (పి టి ఐ)

అమోహా నియోజకవర్గం ఉపఎన్నికలో ఆచార్య కృపలాని విజయంపట్ల ప్రజా సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ తిలక్ సింగ్, డాక్టర్ పి. కె పరిడి గత రాత్రి హర్షం వ్యక్తపరచారు

దేశరక్షణ సమస్యపై ఆచార్య కృపలానీ ఈ ఎన్నికలో పోటీచేసారని కాని ఆచార్య కృపలానీ ఎన్నికలో గెలుపొందిన పక్షంలో దేశరక్షణకు భంగం వాటిల్లకలదని పైనుండి కిందివరకు ఉన్న కాంగ్రెస్ నాయకులు భావించారని శ్రీ తిలక్ సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు

ప్రభుత్వం రైతాంగపట్ల అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా అమోహా ఎన్నికలో ప్రజలు తమ అభిప్రాయం ప్రకటించారని ఆయన వ్యాఖ్యానించారు

దేశ శేమంద్రష్ట్యా లోక్ సభను రద్దుచేసి మధ్యాంతర ఎన్నికలు జరపవలసిన సమయం అసన్నమైనదని కూడా శ్రీ తిలక్ సింగ్ పేర్కొన్నారు

రాజ్యసభ నాయకుడు నెహ్రూ మంత్రివర్గంలో సీనియర్ సభ్యుడైన శ్రీ హాఫిజ్ మహమ్మద్ ఇబ్రాహీమ్ ఓటమివల్ల కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల విశ్వాస రాహిత్యం వ్యక్తమైనదే అన్నమని శ్రీ హాఫిజ్ మహమ్మద్ ఇబ్రాహీమ్ మంత్రిపదవికి రాజీనామా ఇవ్వాలని ఉత్తరప్రదేశ్ విధానసభలో పి. యస్. పి గ్రూపు నాయకుడు డాక్టర్ ఫరీది కోరారు.

ఆచార్య కృపలానీ, డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఎజయం పైన పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి, తిరస్కార విధానానికి వ్యతిరేకంగా వెలుకబడిన మనిషియమని ఉత్తర ప్రదేశ్ విధానసభలో ఐక్య సోషలిస్టు గ్రూపు ఉపనాయకుడు శ్రీ నరసింగ్ నారాయణపాండే పేర్కొన్నారు.

గ్వాటిమాలాలో కమ్యూనిస్టు అనుకూల వర్గాల సూతన దౌర్జన్య విధానం

గ్వాటిమాల, మే 22 (ఎ. పి)

కమ్యూనిస్టు అనుకూల వర్గాలలో నూతన దౌర్జన్య విధానం ప్రారంభమైందని నిన్నటి దినం అధికార వర్గ సభ్యులు తెలిపారు.

క్రిందటి వారాంతంలోని వివిధ ప్రాంతాలలో పాలగు బాంబులు పేలారు. ఎవరూ గాయపడలేదు. నష్టం కూడా స్వల్పమైందే జరిగింది విదేశ సహాయము వాణిజ్య విషయాలను గురించి ప్రభుత్వ ప్రతినిధిగా వున్న కల్నల్ హెక్టర్ మెడినా యింటి వద్ద ఒక బాంబును పెట్టినట్లు పోలీసు అధికారి ఒకరు అన్నారు.

పరకాల మునిసిపల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మృతి

పరకాల మే 22 (స్వవి)

పరకాల టవున్ మునిసిపాలటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ మల్లేశం నిన్న ఉదయం ఆకస్మిక మరణం చెందారు అవసర పనిమీద అసికుకు వచ్చిన శ్రీ మల్లేశం తమ స్థానంలో కూర్చొని ముంచినీళ్లు తాగారని హఠాత్తుగా కిందపడి మరణించారని తెలుస్తున్నది ఆయన వయస్సు 50

మధ్యధరా ప్రాంతంలో అణ్వస్త్రాల నిషేధం

పశ్చిమ రాజ్యాలకు రష్యా ప్రతిపాదన

వాషింగ్టన్, మే 22 (రాయిటర్)

మధ్యధరా సముద్ర ప్రాంతంలో అణ్వస్త్రాలను పూర్తిగా నిషేధించాలని సూచిస్తూ సోవియెట్ యూనియన్, అమెరికా తదితర ప్రభుత్వాలకు ఒక లేఖ వ్రాసినట్టు అమెరికా అధికార వర్గాలు వారు ప్రకటించారు.

బ్రిటను మధ్యధరా సముద్ర ప్రాంతంలోని ఇటలీ గ్రీస్ ఇజ్రాయిల్ తదితర గల దేశాలకు కూడా ఈ లేఖను అందాయి.

ఈ ప్రతిపాదనపై ఇక్కడి వర్గాలలో మొదట కలిగిన అభిప్రాయం ఏమిటంటే ఇది కేవలం ప్రచారపు ఎత్తుగడ అని.

అట్లాంటాలో నేడు నాటో మంత్రి మండలి సమావేశం ప్రారంభకాలాన్ని సమయంలో దీనిని జారీచేశారు.

అమెరికా తిరస్కృతి

వాషింగ్టన్ మే 22 ఎ పి

మధ్యధరా సముద్ర ప్రాంతాన్ని అణ్వస్త్ర రహిత మండలంగా పరిగణించాలని నిన్నరాత్రి రష్యా చేసిన సూచనను ప్రచార ప్రయత్నమని అమెరికా నేడు తోసిపుచ్చినది

జారిటౌన్‌లో సమ్మెదారులపైన బాష్పవాయు ప్రయోగం

జార్జిటౌన్ బ్రిటిష్ గయానా మే 22 ఎ పి) ప్రజల అభ్యున్నతి పార్టీ కార్యాలయం "ఫ్రీడంహౌస్" పైన సమ్మెదారులు రాళ్ళు పిరాలు విసిరారు గుంపులను చెదర గొట్ట టానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు. నిన్న ఉదయం జరిగిన సంఘటన తరువాత పోలీసులు ఆ ప్రాంతంలో గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు. ఒకరిని అరెస్టు చేశారు. సోమవారం మధ్యాహ్నం రాత్రికూడా గుంపులుగా బయలు దేరిన జనాన్ని పోలీసులు చెదర గొట్టారు రాళ్ళ వర్షం ప్రారంభించిన సమయంలో, ముఖ్యమంత్రి డాక్టర్ చెడ్డీజగన్ పార్లమెంటరీ సమావేశంలో వున్నారు.

అత్యవసర నిబంధనలను గురించిన చర్చ జరగక మాపానికి వాయిదా వేయాలనే విషయాన్ని గురించి రాష్ట్ర శాసన సభలో చర్చ జరుగుతుంది:

శ్రీ సంజీవరెడ్డి వ్యతిరేక వర్గాలకు శ్రీ ఆనెం హెచ్చరిక

నెల్లూరు మే 22 (స్వవి)

శ్రీ నీలం సంజీవరెడ్డిని ముఖ్యమంత్రి పదవినుండి తొలగించాలని ప్రయత్నిస్తున్న పి సి. సి. లోని కొన్ని వర్గాల వారికి వారి ప్రయత్నం ఘోర వైఫల్యాన్ని పొందగలదని నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీఆనెం సంజీవ రెడ్డి హెచ్చరించారు

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ పూర్తిగా అండగా ఉన్నదున శ్రీ సంజీవరెడ్డిని తొలగించాలని ప్రయత్నించడం హిమాలయా పర్వతాలకు తలబాదుకోనడం వంటి దేనని ఆయన అన్నారు.

శ్రీసంజీవరెడ్డి 61వ జన్మదినం సందర్భంలో నెల్లూరు సహకార కేంద్ర బ్యాంకు భవనంలో జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన సభలో అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ముఖ్య మంత్రికి శుభాకాంక్షలను తెలుపుతూ శ్రీ రెడ్డి ఆయనను శ్రీకృష్ణ దేవరాయలతో పోల్చారు.

ఈ సందర్భంలో శ్రీ సంజీవ రెడ్డి చిత్రపటాన్ని పసుపులేటి పెద్దయ్య నాయుడు ఆవిష్కరించారు.

ఇండియాకు సైనిక సహాయంపై సమగ్ర పరిశీలన

అమెరికా విదేశాంగశాఖ అధికారుల వివరణ

వాషింగ్టన్, మే 22 ఎ పి)

కమ్యూనిస్టు చైనా దాడి ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకై ఇండియాకు సైనిక సహాయం అందజేయగల మని జరగవలసే ఉన్నది.

కమ్యూనిస్టు చైనా దాడి ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకై ఇండియాకు సైనిక సహాయం చేయవలసిందిగా ఇండియా అభ్యర్థనను అమెరికా బ్రిటన్ కామన్వెల్త్ దేశాలు సమగ్రంగా విశదంగా ఒప్పుకున్నాయి అనాన్ని పరిశీలిస్తున్నట్టుగా కనిపిస్తున్నది

అమెరికాను కామన్వెల్త్ దేశాలు అడగనూ లేదు. వాటిని పొందనూ లేదని భారత ఆర్థిక రక్షణ సమన్వయ శాఖ మంత్రి శ్రీ టి. టి కృష్ణమాచారి నిన్న ఇక్కడ ప్రకటించిన సిమ్మట అమెరికా విదేశాంగ శాఖ అధికారులు పై విషయాన్ని వ్యక్తం చేశారు.

ఇండియా తన రక్షణ పాటవాన్ని పెంపొందించుకోవడంలో తోడ్పడ గల మని అమెరికా నిశ్చయంగా తెలిపినట్టు ఈ వర్గాల వారు వివరించారు.

అయితే సహాయం పరిమితి, ఎప్పటిలోగా అందజేయాలి ఎంత శాతం పాటు అమలులో ఉండాలి అనే సమస్యలపై ఇంకా నిర్ణయం జరగవలసే ఉన్నది.

హిందీ సినీకారులకు నగరంలో అవార్డుల బహూకరణ

హైదరాబాదు, మే 22 ఎ.ఎస్.ఎస్.

హిందీ చలన చిత్రరంగంలో పన్నెండు పద్మశ్రీ ఆలోక్ కుమార్, ప్రఖ్యాత సంగీత దర్శకుడు మదన్ మోహన్ సేవ్యా గాయకుడు శాంతిమాధుర్, పన్నెండుమంది కుమారి శశికళ ఇతర కళాకారులను చలన చిత్ర అభిమానులు గత సాయంత్రం నగరంలో ఘనంగా సత్కరించారు

ఆంధ్రప్రదేశ్ ఫిలిమ్ జర్నలిస్టుల సంఘం అవార్డుల ప్రదానోత్సవ సందర్భంగా ఏర్పాటైన సభకు రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ యం.యస్. లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు.

సంఘాధ్యక్షుడు శ్రీ లోహరీ కళాకారులకు స్వాగతవచనాలు సమర్పించారు.

ఆలోక్ కుమార్, మదన్ మోహన్, అమోల్‌పాల్, శశికళ శాంతిమాధుర్ అబుల్ కరీమ్‌కు డాక్టర్ లక్ష్మీనరసయ్య అవార్డులు బహూకరించారు.

ఇండియాలో చలనచిత్ర రంగానికి ప్రత్యేక రేకూర్చారని ఆలోక్ కుమార్‌కు మంత్రి బహుమతి అర్పించారు

రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఇతరత్ర సౌకర్యాలు కలిగించే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని డాక్టర్ లక్ష్మీనరసయ్య చెప్పారు.

శాయంపేటలో కాంగ్రెస్ అధ్యక్షుడు

వరంగల్, మే 22

పర్కాల్ తాలూకా శాయంపేట గ్రామానికి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య రక్షణ ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కొత్తరఘురామయ్య ఇటీవల వచ్చారు. శోభాయమానంగా తయారు చేయబడిన సమగువై శ్రీ సంజీవయ్య రఘురామయ్య విలేకరులతో మాట్లాడుతూ పరిశ్రమలు నెలకొల్పడంలో పిల్లలకు ఇబ్బందులు కలిగించడానికి ప్రయత్నిస్తున్నట్టు కనిపిస్తున్నది.

అమెరికాను కామన్వెల్త్ దేశాలు అడగనూ లేదు. వాటిని పొందనూ లేదని భారత ఆర్థిక రక్షణ సమన్వయ శాఖ మంత్రి శ్రీ టి. టి కృష్ణమాచారి నిన్న ఇక్కడ ప్రకటించిన సిమ్మట అమెరికా విదేశాంగ శాఖ అధికారులు పై విషయాన్ని వ్యక్తం చేశారు.

ఇండియా తన రక్షణ పాటవాన్ని పెంపొందించుకోవడంలో తోడ్పడ గల మని అమెరికా నిశ్చయంగా తెలిపినట్టు ఈ వర్గాల వారు వివరించారు.

అయితే సహాయం పరిమితి, ఎప్పటిలోగా అందజేయాలి ఎంత శాతం పాటు అమలులో ఉండాలి అనే సమస్యలపై ఇంకా నిర్ణయం జరగవలసే ఉన్నది.

బర్ద్వాన్‌లో తుఫాన్ ఒకరి మృతి: 24 మందికి బీభత్సం గాయాలు

బర్ద్వాను మే 22 (పి టి ఐ)

బర్ద్వానులో గతసాయంత్రం గంటకు 90 మైళ్ళ వేగంతో వీచిన తుఫానులో ఒక వ్యక్తి మరణించాడు. 24 మంది గాయపడ్డారు

తీవ్రంగా గాయపడ్డ అయిదుగురిని ఆస్పత్రిలో చేర్చడం జరిగింది

టెలిగ్రాఫ్, టెలిఫోను తీగెలు తెగిపోయిన ఫలితంగా విస్తృతంగా వున్నందుగంటల సేపు పట్టణానికి బయట ప్రదేశాలతో సంబంధం లేదు ఎల్క్ట్రిక్ తీగెలు తెగిపోయి నందున రాత్రి అంతా పట్టణం అంధకారంలో మునిగిపోయింది.

పెనుగాలికి వృక్షాలు కూలి రోడ్లపై అడ్డంగా పడినందున రాకపోకలకు అంతరాయం ఏర్పడింది

సినీమా పరిశ్రమకు కొత్తకానుక సినీటోరియమ్

హోసూర్, మే 22

పర్కాశ్రమ పంటదే మరొక క్రొత్త పంట "సినిటోరియమ్" ప్రస్తుతం హోసూరులో జరుగుతున్న అంతర్జాతీయ ఫలపుష్ప ప్రదర్శనలో చూపుతున్నారు. నిజం చెప్పాలంటే సినిటోరియమ్ నేడు క్రొత్తగా కనుగొనబడిందేమీ కాదు. పంతొమ్మిది పందల పంవత్సరంలోనే పర్వతమంగా కనుగొనబడి పాసు ప్రదర్శనలో ప్రేక్షకులకు చూపబడిందనుటలో తిరగబాటికి విలువగావుండే తరుగుడు మలి కుర్చీలో కూర్చుని తమ చుటూ పర్వతమయ్యే సినిమాను ప్రేక్షకులు వీక్షిస్తారు

హోసూర్‌లో జరుగుతున్న అంతర్జాతీయ ఫల పుష్ప ప్రదర్శనలో "మే" మాసాంతంలో ప్రత్యేక చలన చిత్ర నిర్మాత "ఆలన్ కెర్డ్ బారిక్" చలన చిత్ర రంగంలో అతి నవీనమైన ఈ చిత్రాన్ని ప్రవేశ పెట్టబోతున్నాడు అతడు దినదినం ఏదోఒక క్రొత్త తనంతో పురోగమిస్తున్న సినిమా రంగంలో "సినిమాస్కోప్", "టాడ్ ఎ ఓ." సినీ మిరకల్ "సినీరమ" లవంటి విశేషాంశంలో ఇది ఎంతోవిశిష్టమైంది చలనచిత్ర పరిశ్రమలో పరిశోధిత అధ్యాయాన్ని ప్రారంభించింది. నిజం చెప్పాలంటే దృశ్యాన్ని చలయాకారంలో ప్రదర్శించే ఈ సిద్ధాంతం ఇబ్బిడి ముబ్బిడి నిన్నటిది కాదు పంతొమ్మిది పందల పంవత్సరం నాటికే విజ్ఞాన శాస్త్రవేత్తలు సస్తిమ్మంలో తళుక్కుమనిన రంగుల ప్రయోగాల అనుభవం, వాడు పారిస్‌లో జరిగిన ప్రపంచ ప్రదర్శనలో ప్రేక్షకులకు చూపబడింది. మొదట చలయాకారంలో అమర్చబడిన పందెర్లాడు కెమేరాలతో దృశ్యాన్ని చిత్రీకరించారు. అనంతరం పందెర్లాడు చిత్రాల్ని పండ్రెండు ప్రొజెక్టర్ల పాయంతో చలయాకారంలో వున్న తెరపై ప్రదర్శించారు. అంటే ప్రేక్షకులకు మూడువందల అరవై డిగ్రీల్లో ప్రదర్శితమైన దృశ్యం కన్పిస్తుంది. వివరంగా చెప్పాలంటే నిన్న వేళంలో మనము ఒక మూగపాత్రగా కూర్చుని చుటూ జరుగుతున్న దాన్ని చూస్తాం. ఈ పద్ధతిపై తర్వాత జరిగిన ఎక్సెస్సో ప్రయోగాలు విజయవంతమవటమేగాకుండా ఒకరకమైన చైతన్యాన్ని కలిగించాయిగాని ప్రయోగశాలను దాటి బాహ్య ప్రపంచాన్ని చూడలేక పోయాయి. కారణం ఒకేసారి పందెర్లాడు కెమేరాలు ఉపయోగించాలి గాబట్టి ముడి ఫిలిం మామూలు కంటే పందెర్లాడు రెట్లు ఎక్కువగా కావాలి

పైపెచ్చు ఈ పద్ధతిలో చిత్ర నిర్మాణానికి కావలసిన సాంకేతిక పరికరాల వెల అధికం ఒకవేళ అధిక వ్యయానికి సిద్ధపడి చిత్ర నిర్మాణానికి పూనుకున్నా ఫలితం తృప్తికరంగా వుండదు దృశ్యాన్ని పందెర్లాడు కెమేరాలతో చిత్రీకరించటం వలన తెరపై ప్రదర్శిత మయ్యే చిత్రంలో శాంతి సమానత వుండదు అదిగాక మూడువందల అరవై డిగ్రీలో కన్పించే దృశ్యం పందెర్లాడు ప్రోజెక్టర్లతో ప్రదర్శించటం కాబట్టి పందెర్లాడు ముక్కల్ని అతికినట్లు కన్పిస్తుంది

అయితే ఆలన్ కెర్డ్ బారిక్ కనుగొన్న సూత్ర విధానంలో ఈ లోపాలేవీ లేవు. నిజ ప్రతిబింబ సిద్ధాంతాన్ననుసరించి అద్దాల సహాయంతో మూడువందల అరవై డిగ్రీలో వున్న దృశ్యాన్ని కుదించి చిత్రీకరించటం జరుగుతుంది. ఈ విధంగా తీసినచిత్రాన్ని ప్రదర్శించటానికి గోళాకృతిలోవుండే ప్రత్యేక మైన సినిమా హాలు కావాలి ప్రేక్షకులకు కాము పెద్దబంతి లోపల కూర్చున్నట్టుంటుంది అడుగునుండి ప్రేక్షకుల మధ్యగా పైకప్పుకు వ్రేలాడుతుంది గోళాకారంలో వుండే అద్దంపైకి చిత్రాన్ని ప్రదర్శించుతారు. దృశ్యం ఈ అద్దం వలన వ్యాకోచం పొంది మూడు వందల అరవై డిగ్రీలో వున్న తెరమీద మనకు ప్రకాశమౌతుంది. అంటే మూడువందల అరవై డిగ్రీలో వున్న తెరమీద అటుగా మన చుట్టూ దృశ్యం కనిపిస్తుంది. ఈ పద్ధతి వలన ఫలితం చాలా తృప్తికరంగా వుంది.

ప్రేక్షకులు తిరుగుడు కుర్చీలో కూర్చుంటారు చుట్టూ వున్న తెరమీద సన్నివేశం ప్రత్యేకమైన పాదవాలలో శబ్దంలో సహజత్వాన్ని కల్గించటంవలన తాము చూస్తున్నది సత్యమేనని భ్రాంతి ప్రేక్షకులకు కలుగుతుంది ఉదాహరణకు తెరమీద రైలు ప్రయాణం సన్నివేశం జరుగుతున్నది ప్రతి ప్రేక్షకుడూ తాను రైలు కంపార్ట్‌మెంటులో కూర్చుని వున్నట్లు భావిస్తాడు. తాను కూర్చున్న కుర్చీక్రింద నుండి రైలు చక్రాల రణగొణధ్వని అకస్మాత్తుగా ఇంజను కూత, ఆంతలో ప్రక్కగా మరో రైలు గర్జన చేస్తూ దాటిపోతున్న శబ్దం అంతలో మరో ప్రక్కన తలుపు తీసుకుని టిక్కెట్ కలెక్టర్ ప్రశ్నం.... చుటూ జరుగుతున్న దృశ్యంలో సన్నివేశానికి తగ్గట్టున్న సహజమైన శబ్దాన్ననుసరించి ప్రేక్షకుడు తనకు తెలుసుకుండానే అవైపుకు తిరుగుతాడు ఇటూ పదే పదే అటు ఇటూ తిలగటంవలన రసభంగమే జరిగి ప్రేక్షకులు చిత్రాన్ని ఆనందించలేని అసౌకర్యం పొందటం సహజంగా చుటూ జరుగుతుండే విశేషాలు పైకి గాని చిత్రతలపైకి గాడ్డిపన్ని వేళాల పైకి గాని అనుకోకుండా మన మనసు మన దృష్టిని మీ మీకు వెళ్ళటం సహజంగా జరిగేదేకదా

